# చలిరాత్రి

సోమంచి రామం




నవంబరు నెల.... ఇరవై అయిదో తారీఖని గురు. ఆ రోజు యెందుకనో స్కూలుకు శెలవు. ఒక్కణ్ణే యింట్లో కూర్చున్నాను .... ఏం తోచటంలేదు. లక్ష్మి, పిల్లలు పుట్టింటికెళ్ళి అప్పుడే పదిహేను రోజులయిపోయింది. ఒంటరితనం దుర్భరంగ ఉంది. ఏమిటో ఏడేళ్ళబట్టీ కాపరం చేస్తున్నా.... లక్ష్మి, పిల్లలు ఒక్క పదిరోజులు దగ్గర లేకపోతే భరించరాని బాధగ ఉంటుంది. ఆ ఒంటరితనం.... దానికితోడు చలి.... ఆ రోజు యెందుకనో పొద్దుటినుంచీ మబ్బు మబ్బుగా ఉంది. గాలి కూడ చలిచలిగ వీస్తోంది ఒళ్ళంతా సూదుల్తో పొడుస్తున్నట్లు బాధ. నాలు రోజులో వచ్చేస్తానన్న లక్ష్మి. తీరా బయల్దేరే సరికి యిబ్బందొచ్చిందంటూ ఉత్తరం రాసి పడేసింది.... అది తీరాక.... ఇంకో ఏదో కారణం.... ఏమైతేనేం?.... వెళ్ళి పదిహేనురోజులు దాటిపోయింది. ఏరోజు కారోజు యెదురుచూడ్డమే అవుతోంది. పగల్లా ఎలాగో గడిచిపోయినా, రాత్రిళ్ళు అబ్బ ...భరించలేక పోతున్నాను. అందులోనూ నా తత్వం....

"నీకింత ఉద్రేకమైతే ఎలాగబావా?" అన్న రాధ మాటలెందుకో చప్పున గుర్తుకొచ్చాయి. అవును.... రాధ.... రాధ నా మేనత్త కూతురు. రాధ అన్న మాటలు అక్షరాలా నిజం. అయితే యేం? ఇంతవరకూ జాగ్రత్తగానే గడుపుతున్నాను జీవితం. కాని.... కాని.... యిప్పుడు యీ పదిహేను రోజుల ఎడబాటు యెంతపని చేయిస్తోంది? లోగడ యిలాటి ఎడబాటులెన్ని కలిగినా ఏమిటో యింత బాధనిపించలేదు. మరి యెందులో వుందో ఆ మహాత్మ్యం. బహుశా కాలం చలికాలం. అందులోనూ ఒంటరితనం. ఒంటరితనం తుంటరిపనులకు దారి తీస్తుందంటారు. నిజమేనేమో; కాకపోతే నాకెందుకింత తపన. గంటక్రితం ఇల్లు ఊడుస్తున్న పనిమనిషికేసి అదేపనిగ చూడబుద్ధయింది. వంగుని హాలు ఊడుస్తుంటే ఏదో వంకపెట్టుకుని అటు యిటు నాల్గుసార్లు తిరిగి పదేపదే ఆమె వక్షోజాల కేసి ఎందుకని చూడాలనిపించింది?

మనసు ఉరకలు పెట్టున్నా ఉగ్గబట్టుకుని గదిలో మంచంమీద పడుకున్న నన్ను ఆమె కావాలని రెచ్చగొట్టిందా?

"యెడతా.... తలుపేసుగోండి!" అంటూ చెప్పడానికి గది గుమ్మం దగ్గరకొచ్చి ఒక్కసారి పైట దులుపుకుంది. నే చూస్తున్నానని తెలిసికూడ.... అప్పుడు స్పష్టంగా కనబడ్డాయి తన కళ్ళకు ఎత్తయిన ఆమె పాలిండ్లు. (ముగ్గురు పిల్లల తల్లి అయిన) లక్ష్మి ఎండిపోయిన రొమ్ముల్ని పరిహసిస్తున్నట్టున్నాయి ఆమె పాలిండ్లు. ఏమిటో నాకళ్ళకు మైకం కమ్మినట్లయిపోయింది. ఏం అనాలో తోచక నీళ్ళు నములుతూ—గొంతు తడబడుతూ "అప్పుడే వెళ్ళిపోతున్నావా?" అన్నాను

"యెడతా పొద్దుటే చీకటుండగానే వత్తాగా" అంటూ నేను సమాధానం చెప్పేలోగానే వెళ్ళిపోయింది.

ఏమిటి? ఇది కావాలనే నన్ను పురికొల్పుతోందా? పొద్దుటే చీకటుండగానే వస్తానంటో ఉద్దేశం? నాదే పిరికితనం. ఆడది అంతకంటా ఏం విప్పి చెప్పగలదు. గంటక్రితమే ధైర్యం వహిస్తే యీ రాత్రల్లా....చెయ్యి జారి

పోయింది. ఏం లాభం? చలిగాలి ఒక్కసారి తివ్వన వీచింది. నా ఆలోచనలు చెదిరిపోయాయి. మళ్ళీ రాధ గుర్తొచ్చింది. రాధ నిజంగా యెంత అందంగ ఉండేది ప్పట్లో ఇప్పుడెలా వుందో అదృష్టవంతుడు వాడెవడో. రాధను చేపట్టే అదృష్టం నాకు కలగనందుకు యెంతో బాధపడ్డాను. ఈ క్షణంలో రాధ వస్తే.... ఈ రాత్రి .... ఈ చలి రాత్రి ....రాధతో....అబ్బ! అంత అదృష్టమా! నాకు ఛీ! అన్నీ పాడు ఆలోచనలే వస్తున్నాయి. అందుకే! భగవాన్! ఈ వంటరితనం యికెప్పుడూ కలిగించకు. నాతిగల బ్రహ్మచర్యం గడపడం నా తరంకాదు. అందులోనూ చలి కాలం!

గడియారంకేసి చూశాను అయిదు గంటలయింది. అప్పుడే సూర్యుడు ఇక అలసిపోయాను బాబూ! నాకూ చలేస్తోంది. అంటూ యింటికె వెళ్ళిపోయే ప్రయత్నంలో వున్నాడు.

కిటికీకి యెదురుగా కుర్చీవేసుకుని కూర్చుని వీధికేసి చూస్తూ కూర్చున్నాను. అసలే పల్లెటూరు. ఏం తోచదు. ప్రక్కనే రేడియో మ్రోగుతూనే వుంది. ఊళ్ళోకి కొత్త లంబాడీ జనం వచ్చిపడ్డారు. వాళ్ళని చూస్తుంటే కొంత కాలక్షేపం పాపం యీ చలిలో వాళ్ళు యెలా బ్రతుకుతున్నారో, పాకల్లో పడుకుని కప్పుకుందుకు దుప్పట్లేనా లేకుండా చీకట్లో ఒకళ్ళ ప్రక్కన ఒకళ్ళు వెచ్చగా.... వాళ్ళకి ఉద్రేకం ఉండదేమో! ఏదో ఆలోచిస్తూ తలెత్తి చూశాను. కిటికీ ప్రక్కగా అరుగుమీద ఓ యిరవై యేళ్ళ అమ్మాయి కూర్చుంది. రేడియో పాటలు వింటూ ఆమె వంటిమీద బట్టలు సరిగా లేవు. లంగాయో, చీరో, తెలియదు కట్టుకుంది. లోపల బాడీ ఉంది కాని చిరిగిపోయింది. జాకెట్టు చిరిగిపోయిన పెర్లిమది. పాతది. మంచి వయస్సులో వుండేమో ఉన్నతమలైన ఆమె రొమ్ములు బట్టల్ని తొలగించుకుని బయటకి రావడానికే ప్రయత్నిస్తున్నాయి. నేను చూడగానే ఆమె చటుక్కున సిగ్గుపడి పమిట సర్దుకుంది. ఈ రోజన్నీ యిలాటి దృశ్యాలే కనపడుతున్నాయి. నరాలన్నీ లాగుతున్నట్లనిపిస్తోంది. అవయవాలన్నీ వుద్రేకపడిపోతున్నాయి అప్రయత్నంగా ఆమెకేసి చూసి చిన్నగా నవ్వాను. ఎందుకు నవ్వానో నాకే తెలియదు. బహుశా ఆ నవ్వుకే ఆమె నాకు లొంగిపోతుందనే ఏమో! ఆమె కూలి మనిషి కాబట్టి లొంగిపోతుందని నా ఊహ అయివుండవచ్చును. అంతే, దాంతో ఆమె చివాల్న లేచి అరుగు దిగి వెళ్ళిపోయింది. గట్టిగా ఒక్క నిట్టూర్పు విడిచి మళ్ళీ ఆలోచనలో పడ్డాను.

ఇంతలో బస్సు వచ్చింది. లక్ష్మి, పిల్లలు రావచ్చు. గుమ్మంకేసి చూశాను. నా కళ్ళు చీకట్లు క్రమ్మినట్లయింది.

రాధ....నా అందాల రాధ గుమ్మంలో ప్రత్యక్షమయింది. కలా! నిజమా! కళ్ళు నలుపుకుని మరీ చూశాను. రాధే! సందేహం లేదు. క్షణంక్రితం ఏ రాధ అయితే యిప్పుడొస్తే....యీ రాత్రికి.... బాగుంటుందని ఆశించానో ఆ రాధే వచ్చేసింది. కాని యెందుకో మనసు గుబగుబలాడింది. గుండెలు గబగబ కొట్టుకున్నాయి. రాధ యివాళ వచ్చిందేమిటాని....లక్ష్మి, పిల్లలు లేని సమయంలో....ఈ చలికాలంలో....యీ ఒంటరితనంలో....ఈ ఉద్రేక సమయంలో.... సాయంత్రమైపోయి చీకటి పడిపోయేవేళ, ఏమిటో....విధి నన్ను పరీక్షిస్తున్నాడేమో! రాధను నేను కోరుకున్న మాట వాస్తవమే. కాని అది ఊహలో మాత్రమే....వాస్తవంలోకాదు కాదు....రాధ ఒంటరిది కాదు. గృహిణి. రాధ పరాయిది. అలాటి రాధ........

"రాధా! నువ్వా" అన్నాను. ఈ మానసిక సంఘర్షణలో పడి నలుగుతూ!

"అవును బావా నేనే!" అంటూ నవ్వుతూ దనువుగా హాండ్ బ్యాగ్‌తో యింట్లోకి వచ్చింది రాధ.

నిజంగా రాధ దేవత. రాధ నడుస్తుంటే గజ్జె కట్టి నాట్యం చేసినట్లే ఉంటుంది. రాధ మాట్లాడితే వీణ మీటుతున్నట్టుంది. రాధ నాలుగా కొంటెగా చూస్తే హృదయం పరవశించిపోతుంది.

"అదికాదు రాధా! లక్ష్మి, పిల్లలు," అన్నాను.

HEARTY SANKRANTI

GREETINGS

Phone : 6988

NOVEL

PRINTERS

VIJAYAWADA - 2

"నాకు తెలుసు బావా!" అంది నవ్వుతూ.

చిత్తయిపోయాను. ఏమిటి వాళ్ళ విపరీతము. లక్ష్మి పిల్లలులేరవని రాధకెలా తెలిసింది? అసలు రాధ యెక్కడినుంచి వచ్చిందిప్పుడు? యెందుకొచ్చినట్టు?

"ఏం బావా నేరావడం నీకు కష్టంగా ఉందా?" అంది పంచీలో బట్టలు తీస్తూ....

"ఛా! ఛా! అదేంమాట రాధా! నువ్వు రావాలనే నేను యెప్పుటూ కోరుకుంటున్నాను" అన్నాను

"మరయితే నేను స్నానంచేసి రానా? అంది సంచీలోంచి చీర, జాకెట్టు వగైరా తీసుకొంటూ.

"వేడ్నీళ్ళు పెట్టుకుంటావా?...." అన్నాను.

"ఫర్వాలేదు బావా! చన్నీళ్ళే పోసేసుకుంటాలే! అన్నట్టు అన్నం వండద్దూ అంది రాధ.

"నాకోసం యింతక్రితమే ఉడకేసుకున్నాను." అన్నాను.

"అయితే నన్ను భోంచేయద్దంటావా బావా?"

"అబ్బెబ్బే.... మళ్ళావండితే."

"ఒక్క అరగంటలో వంట పూర్తిచేసి స్నానంచేసి వస్తాను." అంటూ యిల్లంతా గబగబా కలియతిరిగి ఎక్కడెక్కడేమున్నాయో యిట్టే తెలుసుకుంది.

రాధ అలా యింట్లో అందంగా తిరుగుతూంటే లక్ష్మి స్థానం ఆక్రమించేసోందాని పించింది నాకు. స్టౌ వెలిగించి, కుంపటి అంటించి సోమీద బియ్యం పడేసి, కుంపటిమీద బంగాళాదుంపలు వేయించేసింది. దొడ్లో పొయ్యి అంటించి వేడినీళ్ళు పెట్టుకుంది. అరగంట అని అన్నదేకాని పావుగంటలో. యిరవై నిముషాల్లో వంట పూర్తిచేసి స్నానానికి నీళ్ళు సిద్ధం చేసి కొవి నిప్పులు ఆర్పేసింది.

"బావా! స్నానంచేసి వస్తాను." అంటూ దొడ్లోకివెళ్ళి వంటింటి తలుపు దగ్గరగావేసింది. వంటింటి వెనకాలే నీళ్ళదొడ్డి ఉన్నది.

హాల్లోకివచ్చి కూర్చున్నాను. ఏమిటో చీకటి పడిపోయింది. క్షణ క్షణానికి ఉద్రేకం ఎక్కువయిపోతోంది.

"రాధ ఎందుకొచ్చిందో యిప్పుడు తనకోసమేనా!

"అయినా రాధ పరాయిది. రాధ ఉద్దేశమేమిటో."

"బావా! స్నానంచేసి వస్తాను...." అంటూ వెళ్ళిందేమిటి, ఉద్రేకం ఆగడం లేదు. వంటింట్లోకి వెళ్ళాను. దొడ్డివైపుకుండే తలుపు నెమ్మదిగా లాగాను బైట గొళ్ళెం పెట్టేవుంటుందని ఊహించాను. కాని కాని ఆశ్చర్యం! గొళ్ళెం పెట్టలేదు రాధ. బహుశా రాధకు అక్కడ గొళ్ళెం వున్నట్టు తెలియదేమో! తీరాతాను తొందరపడి వెడితే_ రాధ ఏమనుకుంటుంది? తనగురించి ఏమనుకుంటుందో! చూడ్డానికి వచ్చిన రాధను అన్యాయంచేసి పంపడమా! ఏం తోచడంలేదు. క్షణక్షణానికి నరాల బిగువు ఎక్కువైపోయింది. అవయవాల పొంగు అధికం కాసాగింది. తలుపు తీసేశాను.

"చీర కట్టుకోస్తా బావా!...." అంటూ అప్పుడే స్నానం ముగించేసి చీర చుట్టబెట్టుకుంటూ అంది రాధ!

బిక్కచచ్చిపోయాను.

"నీకింత ఉద్రేకమైతే ఎలాగ బావా!" అని చిన్నప్పుడు రాధ అన్నమాటలు చెళ్ళున నా మనస్సుకు తగిలాయి. అంతే_ గిరుక్కున వెనక్కి తిరిగాను.

"క్షమించు రాధా! స్నానం పూర్తయిందేమోనని వచ్చాను" అంటూ హాల్లోకి వచ్చేశాను.

"ఫర్వాలేదు అయిపోయిందిలేబావా! అంటూ రాధ నన్ననుసరించింది.

నేను యిక అక్కడ ఉండలేక వీధి అరుగుమీద కూర్చున్నాను. బలవంతాన వుద్రేకాన్ని ఆపుకుంటూ - క్షణంలో


సంక్రాంతికి మా ఖాతాదారులకు శుభాకాంక్షలు

**శ్రీ పాండురంగా ఇంజనీరింగు కంపెని**

***Agents, Sanitaryware Dealers, Engineers & Contractors***

| Branch : | H. O. : | Branch : |
| --- | --- | --- |
| G. N. T. Road | Gandhinagar | Prakasam Road, Governorpet |
| *ELURU* | *VIJAYAWADA*-3 | *VIJAYAWADA*-2 |
| Phone : 536 | Phoue : 3785 | Phone : 5176 |

మా వద్ద అన్నిరకముల శానిటరీ సామానులు, సిమ్మెంటు రేకులు, ప్లయివుడ్సు, రంగులు, R. C. C. పైపులు, యింకను ఎన్నోరకములకు మాతో సంప్రదించండి.

మనస్సు గతంలోకి వెళ్ళిపోయింది.

రాధ నాకన్న అయిదేళ్ళుచిన్నది. నేనప్పుడు పిప్తు ఫారం చదువుతున్నాను తాతగారిదగ్గర....ఆ యేడే రాధనుకూడ తాతదగర అట్టెపెట్టాలని అనుకుంది మా మేనత్త. అప్పటికి రాధకు పదకొండేళ్ళనుకుంటాను నాకు పదహారేళ్ళేమో! చదువు అంతగా అంటకపోవటంచేత యింకా పిప్తుఫారంలోనే వున్నాను, రాధను సెకండు ఫారములో గాబోలు చేర్చారు. అప్పటికే రాధ బొద్దుగా పుష్టిగా ఉండేది. ఇద్దరం కలిసే బడికి వెళ్ళేవాళ్ళం కాని అప్పట్లో నాకేం అనిపించేదికాదు. కాని ఆ మరునటి సంవత్సరం స్కూలు ఫైనలులోకి వచ్చాక ఓసారి ఓ ఫ్రెండు నన్ను వాళ్ళింటికి తీసికెళ్ళాడు. వాళ్ళు కులాపికి కళావంతులు వాళ్ళ పూర్వీకులు వృత్తిచేసేవారు కాని వీరు మానేశారు. అయినా వాళ్ళింట్లో యింకా పూర్వకాలపు శృంగారపుట్టాల తాలూకు ఫోటోలువున్నాయి అవి చూడ్డం అదే ప్రధమం. అప్పుడే నాలో నిద్రిస్తున్న ఒక నూతనశక్తి కొంచెం కొంచెం మేలుకోసాగింది. దానికి తోడు వాళ్లింట్లో ఓ సెక్సు పుస్తకం దొరికింది. అందులో కధలు నాకెంతో నచ్చాయి. ఈరెండు నాకు కొత్తశక్తినిచ్చినట్లయింది. ఆ సాయంత్రం యింటికి వచ్చినప్పటినుంచి నా దృష్టి అంతా కొత్తవింతను సంతరించుకుంది. ఏ వస్తువును చూసినా సెక్సు దృష్టిగానే కనపడింది. కళ్ళు మూసుకున్నా కళ్లు తెరచుకున్నా ఎవరో ఊహాసుందరిని నాచేతులో చుట్టేసి ఉక్కిరిబిక్కిరి చేస్తూ ముద్దిడుతున్నట్టే అనిపించసాగింది. అందుకే గాబోలు. యింటికి రాగానే ఆసాయంత్రం నాకళ్లు రాధకోసం వెతికాయి. అటు యిటు తిరిగాను. గదిలో రాధ పుస్తకాలు తీసికొంటోంది. చదువుకుందామని గబగబా వెళ్లాను. గట్టిగా కౌగలించుకున్నాను. గబగబ ముద్దులు పెట్టేసుకున్నాను.

"ఛీ! పాడు! ఏంటిబావా యిది!" అంటూ నాచేతుల్లోంచి జారిపోయింది రాధ! అప్పుడే నాచేతులు కొంచెం ఉబ్బెత్తుగా వున్న ఆమె రొమ్ము భాగాన్ని చాలసార్లు రాసుకున్నాయి. అంతే. ఆరోజు నుంచి రాధను నేను కళ్ళతోనే తినేయడం అలవాటు చేసికొన్నాను రాధకూడ అందీ అందకుండా తప్పించుకు తిరిగేది. ఆమె మొదటి పుట్టం ఆయేటికదే!—

ఆ తర్వాత నేను యింటర్మీడియేటు చదవడం కోసం బందరు వచ్చేశాను. ఇంటరు రెండేళ్ళలోనూ సెలవలకూ తాతగారి ఊరు వెళ్లేవాడివి. కాని ఆ రెండేళ్ళలోనూ రాధను కలవడం వీలుపడలేదు. సరిగ్గా నేను సెలవలకు వెళ్ళేసరికి రాధకూడా సెలవలకు వెళ్ళిపోయేది ఈ రెండేళ్ళలో నాకు సెక్సు సాహిత్యంమీద మరింత మోజు కలిగింది. అవకాశం దొరికిన అందిన పుస్తకాలన్నీ చదివేశాను. అయితే అనుభవంలోగాని ఆచరణలోగాని ఏ మాత్రం అవకాశం దొరకలేదు. ఎలాగెలాగో దేవుడిదయవల్ల యింటర్మీడియేటు బొటాబొటీ మార్కులతో పాసయ్యాను. ఆ తర్వాత ఒక సంవత్సరం చదువు ఖాళీ. ఎందుకంటే – అదంతా ఓ పెద్దకధ సెక్సుకధ కాదులెండి! – అందుకని ఆ విధంతా చెప్పి మిమ్మల్ని విసిగించను— ఆ మరునటి సంవత్సరం భీమవరంలో B.Sc. లో చేరాను.

### స్త్రీలేని ప్రపంచం

స్త్రీలు లేని ప్రపంచంలో పురుషులగతి ఏమిటని మార్క్ ట్వెయిన్ నెవరో అడిగితే "ఆదోగతి – తగ్గిపోతారు"– బాగా తగ్గిపోతారన్నాడు.

ఇక్కడే రాధతో మళ్లీ కలుసుకొనే ఏర్పాటు జరిగింది. అదృష్టవశాత్తు రాధ వాళ్ళ నాన్నకు భీమవరం ట్రాన్స్ఫరవడం – నేనుకూడ వాళ్ళింట్లోనే వుండి చదువు సాగించాల్సిరావటం జరిగాయి. అప్పటికి రాధ వయస్సు 16 సం॥లు వెళ్ళి 17 సం॥ వచ్చాయేమో! అన్ని విధాలా పెద్దదైంది. P.U.C. లో చేరింది. శారీరకంగా మార్పుచెందిన రాధను తనివితీరా చూసేభాగ్యం నాకు ఆరెండేళ్ళలోనూ కలిగించినందుకు దైవాన్ని యెంతో పొగిడేశాను అప్పట్లో!– అయితే యేం! యింట్లో అత్తయ్య పిల్లలుకూడ ఉండటచేత– యిల్లు అంత పెద్దదికాక పోవడంచేత ఏ విధమైన ప్రయోగానికీ అవకాశం మాత్రం కలగలేదు. ఇలా వుండగా ఒకసారి తాతయ్యకు జబ్బుచేసిందంటే అత్తయ్య పిల్లలిద్దర్ని తీసికొని వెళ్ళింది ఇక యింట్లో రాధ రాధ తమ్ముడు. రాధ నాన్నగారు నేను ఓరోజు సాయంత్రం రాధ నాన్నగారు ఆఫీసునుంచి యింకా యింటికి రాలేదు. రాధ అప్పుడే కాలేజీ నుంచి నాకన్నముందు వచ్చేసింది. నేనేదో Practicals చేసి కొంచెం ఆలస్యంగా యింటికొచ్చాను. తలుపులన్నీ తీసే వున్నాయి. ఇంట్లోకివచ్చి వీధి తలుపు గడియవేశాను. పడకగది తలుపులు కొంచెం దగ్గరగా వేసి వున్నాయి. ఆ గదిలో లైటు వెలుగుతోంది. రాధకోసమే వెతుకుతున్న నా కళ్లు వెంటనే స్నానంచేసి వచ్చినట్టుంది రాధ. ఎదురుగా గోడకు నిలువుటద్దం కేసి తిరిగి లంగా కట్టుకుంటోంది. అద్దంలో స్పష్టంగా పచ్చిగావున్న ఆమె శరీరశోభ పొంకం బింకంగావున్న ఆమె వక్షోజాలు కొట్టొచ్చినట్లు నాకు కనిపించాయి. చుటూచూశాను. ఎవ్వరూ లేరు. యింట్లో అంతే– ఒక్కసారి తలుపుతోసుకుని లోపలికెళ్ళి వెనకనుంచి అమాంతం రాధను నాకౌగిల్లోకి తీసికొని ఆమెను నాచేతుల్లో అదిమిపెట్టేశాను.

తల వెనక్కి తిప్పిన రాధముఖంమీద ముద్దులు కురిపించేశాను.

"ఛీ. బావా! నీకింత వుద్రేకమైతే ఎలాగ!" అంటూ నా చేతుల్లోంచి జారిపోయి వంటింట్లోకిపోయి బట్టలు కట్టేసుకుంది.

ఇది ద్వితీయఘట్టం. అంతే. ఈ రెండు ఘట్టాల్లోను రాధ నన్ను వారించనూ లేదు. అంగీకరించనూలేదు. ఓయి మానవుడా! క్షణికోద్రేకంలో యెంత దిగజారిపోతావురా! "అన్నట్లు గచూపేది. ఈ సంఘటనలనుబట్టి రాధకు నాకు ఏలాటి సంబంధముందని మీరనుకున్నా నాకేం పరవాలేదు. కారణమేమంటే - ఆతర్వాత మళ్ళీ రాధను నేను ఏరకంగానూ కలుసుకోలేకపోయాను. ఆ మరుసటి సంవత్సరమే రాధ నాన్నగార్కి ట్రాన్స్ఫరయిపోవడం - నా చదువు పూర్తయిపోయాక మళ్ళీ ఉద్యోగప్రయత్నంలో పడటం ఆతర్వాత గుంటూరులో B. Ed.లో చేరటం జరిగాయి. ట్రైనింగు అవుతుండగా రాధ పెళ్లి శుభలేఖవచ్చింది. రాధవ్రాసిన ఉత్తరం పెళ్లికి మరీమరీ రమ్మని - వచ్చింది. కాని ఖర్మ తెల్లారితే ప్రాక్టికలు పరీక్ష విధిని తిట్టుకుంటూ - రాధ అదృష్టానికి నా దురదృష్టానికి మనస్సులోనె ఊరట కలిగించుకున్నాను.

ఆ తర్వాత ట్రైనింగు పూర్తిచేసి యీ పల్లెటూళ్ళో బడిపంతులుగా చేరిన మూడేళ్ళకు లక్ష్మితో వివాహం జరిగింది. తర్వాత సంవత్సరాని కొక్కరు చొప్పున పిల్లలు.

* * *

"భోంచేద్దామా! బావా!" అన్న రాధ పిలుపుతో నా ఆలోచనలు కట్టిపోయాయి.

"పెట్టావా అంటూ లోపలికొచ్చేశాను.

అప్పటికే రాధ రెండుకంచాల్లోను వడ్డించేసింది. ఏమిటో!—లక్ష్మిని మరిపించేసోంది. ఈ సమయంలో లక్ష్మి చూస్తే ఎంత బాధపడుతుందో అనిపించింది .... కూరముక్కలు యెక్కువయాయి నాకు....తీసి పక్కనపెట్టేశాను.

"అరె! పారేస్తావా బావా ! .... బలేవాడివే!—" అంటూ తనుతీసుకొని తన కంచంలో వేసుకుంది :

"రాధా! ఏమిటది? నా యెంగిలి...." అన్నాను.

"ఏం తినకూడదా!....యివాళ తిన వచ్చులే!...." అంది నవ్వుతూ!—

ఏమిటో ! నాకర్థంకాలేదు .... రాధ తత్వమే అంత!—మొదటినుంచీ - ఆదే


# ది ఏలూరు కో ఆపరేటివ్ అర్బన్‌బ్యాంక్ లి.,

నెం. 1356 ఏలూరు

ఫోన్ : నెం. 143 స్థాపితం 1914

| | | |
|---|---|---|
| ఆథరైజ్డు కాపిటల్ | (Authorised Capital) | 1 Lauck |
| చెల్లించబడిన షేరుధనం | (Paid up capital) | 95000 |
| (Pixed Deposits) | డిపాజిట్లు | 30000 |

అన్నిరకముల డిపాజిట్లు స్వీకరించబడును. ఫిక్సెడ్ డిపాజిట్లపై దిగువ విధముగా వడ్డీ చెల్లింపబడును.

| | |
|---|---|
| ఆరు మాసములనుండి ఒక సం॥ వరకు | 5 1/2 % |
| ఒక సం॥రం పైన 2 సం॥ల వరకు | 6 1/2 % |
| రెండు సం॥లు ఆపైన 3 సం॥ల వరకు | 7 1/4 % |
| 3 సం॥లు ఆపైన 5 సం॥ల వరకు | 8 % |
| 5 సం॥లు ఆపైన డిపాజిట్లపై | 9 % |

పైండా వెంకటరత్నం.
ప్రశిడెంటు

ప్రతాప్ పబ్లికేషన్స్
మాచవరం-విజయవాడ-4

నూతనంగా సమర్పించు
5 మంచి నవలలు

1. ఎందరో భక్తులు!
2. హనీమూన్
3. మహామేధావి
4. నిప్పులాంటిమనిషి
5. లేడీ టైపిస్ట్

ఒకోనవల వెల: 5/-
రచన రావి శ్రీమన్నారాయణ
మరింకే ప్రచురణకర్త ఇవ్వాలేని భారీ సెటప్, చాలా కొద్ది మంది రచయితలు మాత్రమే వ్రాయగలిగిన చక్కని ఇతి వృత్తాలు....

పాఠకులకు ప్రత్యేకం
ఒక నవలయితే 4-00
కోరుకున్న ఏ మూడు నవలలయినా రు. 10/- మాత్రమే!
పోస్టు ఖర్చులు మేమే భరిస్తాము!

మంచి పుస్తకాలు చదవాలనుకునే వారికి అతి చౌక ధరలో ఇదిమంచి అవకాశం
నేడే వ్రాయండి!

తంతు ! ఇంతికి ఆమె మనోభావాలేమిటో !—

భోజనం ముగించాను .... అలవాటు ప్రకారం వక్కపొడి వేసికొన్నాను ....

"తమలపాకులు లేవా బావా ? ..." అంది రాధ !

"లేవు....ఏం నీక్కావాలా ? ...." అన్నాను....

"అంటే నీ కక్కర్లేదా ? ...." అంది రాధ.

"ఉంటే వేసికొంటా....లేకపోతే—" అని ఆగిపోయాను.

ఈలోగా గిన్నెలు అవి సర్దుతోంది రాధ....పక్కలు యెలా వెయ్యాలా అని మనస్సులో పీకుతోంది నాకు !— గదిలో పెద్దమంచంమీద రాధను పడుకోమనిచెప్పి — హాల్లో మడత మంచంమీద నేను పడుకుందామని అనుకున్నాను. హాల్లో మడతమంచం వేస్తున్నాను.

"అదెవరికి బావా ?" అంది రాధ కొంటెగా వంటింట్లోంచివస్తూ !—

"నాకే!—నువ్వాగదిలో పెద్దమంచం మీద పడుకో!—" అన్నాను .... ఏం ప్రమాదం జరక్కుండా ఉండాలని లోపల కోరుకుంటూ ! —

"పిచ్చిబావా!—మనుషులు దూరమైనంతమాత్రాన మనసులు, మమతలు దూరమౌతాయా?...." అంది నవ్వుతూ!

ఏమిటో! రాధ వుద్దేశం ? — నాకేం బోధపడటం లేదు .... ఇవాళ రాధ మాట్లాడే ప్రతిమాట వెనకాల ఏదో ప్రత్యేక అర్ధంవున్నట్లే వుంది!—ఇంతకీ రాధ తనని వాంఛిస్తోందా ! ఏమో!—

మడత మంచంమీద పక్కవేసుకున్నాను .... ఈలోగా రాధ కట్టుకున్న చీర మార్చేసింది....తెల్లని మల్లెపువ్వులాటి వాయిల్ చీర కట్టుకుంది .... తల్లో చేమంతులు పెట్టుకుంది!—ఎక్కడినుంచి తెచ్చిందో రెండు కిళ్ళీలు—తనొకటి వేసుకుంది...."పోనీ కిళ్ళీ వేసికోబావా ?—" అంటూ వచ్చి నానోట్లో కుక్కింది ఆ కిళ్ళీని ....

"అమ్మ దొంగా!—కిళ్ళీ ఉంచుకునేనా తమలపాకులు అడిగావు!" అంటూ ఇక వుండబట్టలేక ఆమెచేయి పట్టుకున్నాను....

నేర్పుగా చేయిపట్టు తప్పించుకుంటూ "నీకింకా వుద్రేకం తగ్గలేదు బావా !" అంటూ పోయి పడక్కుర్చీలో పడుకుంది!—

సిగ్గుపడిపోయాను .... రాధ ముఖం చూడలేక మంచంమీద పడుకుని గోడవైపుకి ఒత్తిగిలి పడుకున్నాను — రాధ మనస్తత్వాన్ని వూహించలేక ఒలవంతంగ కళ్ళుమూసికొని పడుకున్నాను. క్షణంలో నిద్రపోవాలని ప్రయత్నించాను....

కాళ్ళదగ్గర ఏదో తగిలితే వులిక్కిపడిలేచాను .... తీరాచూస్తే రాధ నా మంచందగ్గర నా కాళ్ళమీద తలపెట్టుకుని కూర్చుంది. ఏడుస్తూన్నట్లుగా!—

"రాధా!—నిద్రపోలేదా? " అన్నాను. గోడ గడియారం కేసిచూస్తూ !— పన్నెండు గంటలయింది.

"లేదుబావా! .... నిద్రరావటంలేదు, నీకోసం వచ్చిన నాకు నీవురానిదే నిద్రమాత్రం యెలావస్తుంది? ...." అంటూ లేచివచ్చి రాధ నా పక్కలోకూచుంది.

నాకు అంతా అయోమయంగావుంది !

"రాధా!—ఏమిటిది? — నన్ను వెర్రివాడ్ని చేస్తున్నావు!" అన్నాను.

"లేదుబావా! లేదు, ఇంతవరకు చేశానేమో!—క్షమించు ! ఈ రాత్రికి నీ యిష్టం! రా!—ఇదివరలో నీకున్న కోరిక తీర్చుకొని నా కోరికతీర్చు...." అంటూ లేచి నన్ను చెయ్యిపుచ్చుకుని లేవతీసింది !—

"రాధా!—మీ ఆయన —" అన్నాను ఏం అనాలో తోచక !

"తెలుసు! బావా! — మా ఆయనే నన్ను వెళ్ళమన్నారు....ఆయన ఇష్టంతోనే నేనిక్కడకు వచ్చాను...." అంది నన్ను గదిలోకి లాక్కెడుతూ!—

ఏమిటి! రాధ చెప్పేది నిజమా ! ఏ భర్తయినా తన భార్యను పరాయి మగాడి దగ్గరకు పంపిస్తాడా !—

"రాధా! నీ భర్తకు ద్రోహంచేస్తూ" అన్నాను రాధ కౌగిలిలో యిమిడి పోతూ !

"కాదు బావా!—ద్రోహం !—కాదు ! నా భర్తవల్ల కోరిక తీరదని తెలిసింది. అందుకు ఆయనెంతో బాధపడుతున్నారు. ఆయనే నన్ను ప్రోత్సహించి పంపారు. రా.... బావా ! ...." అంటూ మరింత తొందర చేయసాగింది ....

అప్పటికే నాలోని నరాలు అవయవాలు మేల్కొన్నాయి. తీరని దాహం నాతో ప్రవేశించేసింది ....

"రా!....బావా! .... నీలో దాగివున్న వుద్రేకాన్ని, వుత్సాహాన్ని చూపించి నీకోర్కె తీర్చుకొని — నాకోర్కె తీర్చు...." అంటూ చేయి పుచ్చుకుని దగ్గరకులాక్కుంది !

లక్ష్మికి ద్రోహం చేస్తున్నానేమో అని మనసులో యెక్కడో మిష బయలుదేరింది.

"ఇలా కామవాంఛ తీర్చుకోవడమేనా రాధా నీ కోరిక?" అన్నాను ఆమెలోకి ఒదిగిపోతూ !

"కామవాంఛ కాదుబావా! మాతృత్వ వాంఛనాది...." అంది హృదయాన్ని హత్తుకొంటూ !

"రాధా!...." అంటూ ఒక్కసారి లేచేశాను .... తల దిమ్మెత్తినట్లయి మంచం దిగేశాను .... నాలోని ఉద్రేకం ఉత్సాహం అన్నీ చప్పగా చల్లారిపోయాయి.... అవయవాలన్నీ చచ్చుబడిపోయాయి. దూరంగాపోయి కుర్చీలో కూలబడ్డాను .... రాధలేచి మంచందిగి బట్టలు సరిచేసికొని దీనంగచూస్తూ నా కుర్చీ దగ్గరకొచ్చింది....

"ఏం బావా? .... తప్పుచేశానా!.... నేను కోరుకోవడం తప్పా !" అంటూ దీనంగ అడిగింది !

"రాధా !" యింకేం అనలేక పోయాను.

"ఏం బావా ! నా కోర్కె తప్పంటావా!—నేనూ ఆడదాన్నే! — నాకూ అందరి స్త్రీలలాగే బిడ్డల్ని కనాలనే వాంఛ వుండదంటావా ? మాతృత్వం పొందటంకంటే స్త్రీకి గర్వకారణం యింకేముంటుంది చెప్పు!—" అంటూ చెప్పసాగింది !

"రాధా! రాధా...." అంటూ వెర్రిగ తల పట్టుకూర్చోడంతప్ప నేనేం చేయలేకపోయాను.

"అవును బావా! .... ఇలా చేయడం నీతివంతమైన పనికాదని నాకు తెలుసు ! అయితే — కట్టుకున్న భర్తవల్ల మాతృత్వం సిద్ధించదని తెలుసుకొన్న స్త్రీ యింతకన్న ఏం చేయగలదు ? నా భర్తకు తెలియకుండా చాటుగ చేయడం లేదీపని! నా భర్త ఉత్తముడు, నా సౌఖ్యమే ఆయన సౌఖ్యమని యిందు కంగీకరించారు...." అంది రాధ!—

"కాని....రాధా!...." ఏం చెప్పాలో ఎలా చెప్పాలో తెలియటంలేదు నాకు !

"నాకు తెలుసుబావా! — అక్కయ్య సౌఖ్యానికి యికెన్నడూ నేను అడ్డురాను....ఈ ఒక్కసారి....యీ ఒక్క రాత్రి నాకు మాతృత్వ భిక్షపెట్టి ...." అంటూ మళ్ళీ తనలోకి లాక్కుంది !

"వెర్రిరాధా ! నే నశక్తుడను !" అంటూ తలపట్టుకుని గోడకేసి వెర్రిగా చూడసాగాను ....

రాధకేం అర్థంకాలేదు. నేను చూస్తున్నవైపే దృష్టి ప్రసరింపచేసింది. గోడమీద ముగ్గురు పిల్లలతోవున్న భార్య భర్తల వాల్‌పోస్టరులాంటి కేలెండరుంది. ముచ్చటగొలిపే సంసారానికి ముగ్గురేవుండాలి సంతానం" అని దాని కింద రాసివుంది.

ఓ క్షణకాలం చూసేసరికి రాధకంతా అర్థమయినట్లుంది !

"క్షమించు! బావా! నిన్ను అందోళన పరచాను. నాకీ జన్మకింతేక బోలు అంటూ నీర్సంగాలేచి మంచంమీద పడుకుంది.

"పిచ్చిరాధా!" అంటూ ఒక్కసారి రాధను దగరసగ తీసికొని-"పడుకో" అంటూ చెప్పి నేనుపోయి హాల్లో పడుకున్నాను.

తెల్లారేసరికి అప్పుడే రాధ అంత చలిలోనూ ఎప్పుడులేచిందో కాలకృత్యాలు తీర్చేసుకుని ఫస్టుబస్సుకు సిద్ధమయిపోయింది .... తీరని కోరికలా ఆమెకళ్ళు ఎర్రగావున్నాయి.

"రాధా!" అన్నాను.

"వెడతాను! బావా!—నన్నుమన్నించు ఈ జన్మకింతే !" అంటూ బయలుదేరింది!—నే నేదో చెప్దామనుకున్నాను. ఇంతలో బస్సు వచ్చేసింది. రాధ వెళ్ళిపోయింది ....

బాగా తెల్లారిపోయింది, మళ్ళీఒంటరితనం....పొద్దుటే చీకటుండగానే వస్తా నన్న పనిమనిషి పొద్దెక్కినాకూడ రాలేదు....కాఫీకోసం కుంపటి వెలిగించాను. ఇంతలో వీధిలో బండి చప్పుడయింది....తీరాచూస్తే లక్ష్మి పిల్లలు దిగారు.

"లక్ష్మి! నన్నెప్పుడూ విడిచి యిక వెళ్ళిపోకు! అందులోనూ యీ చలి రోజుల్లో!" అంటూ లక్ష్మిని పడకగదిలోకి లాక్కెళ్ళి ఒక్కసారి దగ్గరగా తీసికొని మనసారా కౌగలించుకున్నాను.

"మిమ్మల్నొదిలి యికెప్పుడూ వెళ్ళను....పాపిష్టిదాన్ని .... మిమ్మల్ని కష్టపెట్టాను...." అంటూ ఓ చిన్నముద్దు యిచ్చి యింట్లోకి జారుకుంది లక్ష్మి !

భగవాన్! చలిరాత్రి భార్య పక్కన లేకుండా చేయద్దు !—